ప్ర. ఇందిర గారు వందల కోట్ల ధనసంపదకు అధిపతి. ఈ స్వల్పమైన కాపీ హక్కులపై ఆమె కన్నెందుకు పడింది?

జ. మాంత్రికుడి ప్రాణాలు పంజరంలోని చిలకలో ఉన్నట్లు ఇందిర గారి కన్న తండ్రి ఆమె తలపై పెట్టిన పెళ్ళి అనే ముళ్ళ కిరీటంలోఈ ప్రశ్నకు జవాబు ఉన్నది. ఒక ఆడపిల్ల కన్నతండ్రిగా, రాజరికపు కుటుంబం పెద్దగా రాజా ధనరాజ్‌గిర్ తన బాధ్యతను ఎంతో హుందాగా నెరవేర్చారు. అప్పటి నిజాం సంస్థానంలో రాజరికపు కుటుంబాల్లో అగ్రస్థానంలో ఉన్న నిజాం ప్రధాన మంత్రి మహారాజా కిషన్ ప్రషాద్ మేనల్లుడు శ్రీకిషన్ సేర్‌తో 1945లో వివాహం జరిపించాడు. కాని ఇందిర గారు పెళ్లి రోజురాత్రే ఆయనని గోల్కొండ గోడల్లో పాతిపెట్టి పారిపోయింది. దాంపత్యానికి అసమర్థుడని ప్రచారం చేస్తూ ఆయన ప్రాణం పోయేంత వరకు విడాకుల కేసు సాగాదీసింది. వివాహ వ్యవస్థకు, కుటుంబ వ్యవస్థకు ఆమె బద్ధ శత్రువు. పెళ్ళి సంసారాలు చేస్తున్న కవులకు ప్రేమ కవిత్వం ఎర వేసి పట్టసాగింది. మగ్దూం అన్ని కవితా సంకలనాల్లో వీరి పేరు కుమారీ ఇందిరా ధన్‌రాజగిర్ గా ఉంది. ఈ స్వైర విహారానికి కళ్లెం వేయడానికే తండ్రి రాజా ధనరాజ్‌గిర్ తన వీలునామాలో ఇందిర వివాహిత అయితేనే తన ఆస్తిలో వాటా దక్కుతుందని రాసాడు. ఫలితంగానే భార్య అనే ఈ ప్రచారంకోసం పుస్తకాలు తన పేరుతో అందులో వైఫ్ ఆఫ్ శేషేంద్ర అంటూ ఈ నేరపూరిత కేసులకు పాల్పడింది. ఒక నేరంపై ముసుగు వేయడం కోసం మరోనేరానికి ఒడిగట్టింది. ఈమె ఆపాదమస్తకము నేరచరితురాలు. మీరు అన్న వందలకోట్లలోనుంచి రెండు కాకి రెట్టల్లా రెండు కోట్ల చొప్పున హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో, ట్రిపిల్ ఐటీలో, సిసి యమ్ బి కి తన పేరు మీద దానంగా ఇచ్చింది. వాళ్లేవో కార్యక్రమాలు చేస్తుంటారు. ఇన్విటేషన్స్ లో ఆమె పేరు ప్రింటు చేస్తారు. ఇది ప్రచారం. దీని వల్ల సమాజంలో ఎవరికీ ఏ ప్రయోజనమూ ఒరగదు. ఇలా కాకి రెట్టలతో, కుక్కబిస్కెట్లతో తన ప్రచారం కొనసాగిస్తున్నది.

ప్ర. కోర్టు తీర్పు ఆమె ధోరణిలో మార్పుతెచ్చే అవకాశం ఉందంటారా?

జ. నేర చరితుల జీవితాలను పరికించి చూస్తే ఒక విషయం కనిపిస్తుంది. న్యాయస్థానం, నీతి నియమాలు, మంచిచెడు వగైరాలకు వీళ్లు వేయి ఆమడ దూరంలో ఉంటారు. ముంబాయిలో బాంబు పేల్చి పాకిస్తాన్ పారిపోయిన దావూద్ ఇబ్రహిం వారం రోజుల్లోనే తన స్నేహితురాలిని పాకిస్తాన్ రప్పించుకున్నాడు. అక్కడి నుంచే ఎప్పటిలాగే పేలుళ్ల కార్యకలాపాలు నేటికీ కొనసాగిస్తున్నాడు. ఇందిర గారు కూడా అంతే. కోర్టు తీర్పు వెలువడ్డ తరువాత కూడా తన ప్రచార కార్యకలాపాలు ఎప్పటిలాగే కొనసాగిస్తున్నది.

ప్ర. ఈ మధ్య వచ్చిన ఆమె ఇంటర్వ్యూలు చూసారా?

జ. అవును చూసాను. ఆశ్చర్యం వేసింది. ఆమెకు తెలుగు భాష రాదు. ఈ ఇంటర్వ్యూలు ఉడకబెడుతున్న ఆమె తెలుగు వంటవాళ్ళకు ఇందిరగారి ఉర్దూగానీ, ఇంగ్లీషుగానీ రాదు. శాకపాకం తెలీని వంట బ్రాహ్మల తలాతోకాలేని తిరగమాతలివి. అనుభవ సామర్థ్యాలున్న వంటవాళ్లు నేటి పత్రికారంగంలో కొరవడ్డారని ఈ ఇంటర్వ్యూలు రుజువు చేయుచున్నవి. ఇవన్నీ రెడీమేడ్ సామగ్రి. టిఫిన్ సెంటర్ లోని స్టీల్ డబ్బాల్లో ఇడ్లీల్లాంటివి. దినపత్రికనుంచి ఎవరైనా వెళ్ళగానే ఈ రెడీ ఇడ్లీలు వచ్చిన జాగిలాలకు కుక్కబిస్కెట్లు వేసి పంపిస్తున్నది. నిజంగా ఒక ఇండో – ఆంగ్లికన్ కవయిత్రి ముఖాముఖిలో ముందుగా ఆమె పరిచయం, ఇండియా ఇంగ్లీషు రచనలకు వారు చేసిన సేవ, వారి రచనలు వగైరా అంశాలు చర్చించి చివరగా ఆమె కుటుంబం భర్తాపిల్లలు వగైరా టూకీగా ప్రస్తావించాలి. కానీ మన చేతకాని వంటవాళ్లు సరాసరి ప్రేమ కవిత్వం, ప్రేమ పెళ్ళి అంటూ కూరలేని తిరగమాత వడ్డిస్తున్నారు. ఆమె తెలుగేతర మాధ్యమాల్లో తన పురాతన ప్రేమ పురాణాలు వరుసగా పూసగుచ్చినట్లు రాస్తోంది. తెలుగులో మాత్రం ప్రేమ కవిత్వం, ప్రేమ పెళ్ళి వగైరా ప్రచారం చేసుకుంటోంది. ఒక పథకం ప్రకారం ద్విముఖ వ్యూహం నడుపుతోంది. వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య ప్రస్థానంలో, ప్రపంచ సాహిత్య చరిత్రలో ఇదొక హీనమైన నేరగాథగా మిగిలిపోతుంది. ఆమె జీవితకాలంలోనే ఈ ప్రచారమంతా తుడిచిపెట్టుకుపోతుంది. ఆమె అస్తమయానికి ముందే ఆమె వంటవాళ్లు ఆస్థాన జాగీలాలు కనుమరుగైపోతాయి.